నేటి దినపత్రిక
# సూర్య
www.suryatelugudaily.com
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, మహబాద్, భూపాలపల్లి, ములుగు, జనగామ
గురువారం | 22 | ఫిబ్రవరి | 2024 | పేజీలు : 8



## మేడారం మహా జాతరకు ప్రధాని మోడీ శుభాకాంక్షలు



2లో..



### సారలమ్మ ఆగమన వేళ పులకించిన మేడారం
### జయ జయ నినాదాలతో మారుమోగిన
### మేడారం మేడారం గద్దెకు చేరిన సారలమ్మ



# ఆద్యంతం.. అద్వితీయం...



మేడారం సూర్య బృందం, ఫిబ్రవరి 21 (మేజర్ న్యూస్): భక్తజనకోటి ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న అపురూప క్షణాల్లో మొదటి ఘట్టం బుధవారం ఆరంభమైంది. కన్నెపల్లి నుండి సారలమ్మ తల్లి మేడారం వేంచేసి తన తల్లి సమ్మక్క రాక కోసం మేడారం ఆలయ ప్రాంగణాన్ని సిద్ధం చేసినట్టు స్వాగతిస్తుంది. మరోవైపు సమ్మక్క భర్త పడిగిద్ద రాజు, సారలమ్మ భర్త గోవిందరాజులు సైతం మేడారం గద్దెలను అధిష్టించి అమ్మలగన్న అమ్మ మేడారం సమ్మక్క ఆగమనం కోసం కుటుంబ సమేతంగా ఎదురుచూపులు భక్తజన కోటికి అపురూప ఘట్టాలు. కన్నెపల్లి సారలమ్మ మిగతా 2లో..

అగ్రంపహాడు జాతరలో
## సారలమ్మ ఆగమనం


భక్తజన సందోహంతో కిక్కిరిసిన జాతర

సమ్మక్క పూనకాలతో దద్దరిల్లిన ప్రాంగణం

పోలీసుల భారీ పహారా

భాజా బజాయింత్రులతో గద్దెపైన ప్రతిష్ట

7లో



## మేడారం జాతరకు జాతీయ హోదా తెచ్చేందుకు కృషి

బీఆర్ఎస్ పాలనలో మేడారం జాతరకు జాతీయ హోదా తేలేకపోయారు

అటవీ, పర్యావరణ, దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

2లో



# ఆద్యంతం.. అద్వితీయం...



మొదటి పేజీ తరువాయి..

ప్రధాన పూజారి కాక సారయ్య అత్యంత నిష్టతో గత వారం రోజులుగా భక్తిశ్రద్ధలతో కన్నెపల్లి ఆలయంలోని అమ్మ అడియారాలను (పూజా సామాగ్రిని) శుభ్రం చేసి సారలమ్మ తల్లిని మేడారం గద్దెలకు చేర్చే అపురూప ఘట్టం అందరి మదిలో భక్తి తన్మయత్వం ఆరంభమైంది. సారలమ్మను పూజారులు కన్నెపల్లి నుండి జంపన్న వాగు మీదుగా మేడారం సమ్మక్క ఆలయానికి చేర్చి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మేడారం సారలమ్మ తల్లి గద్దెను ఆదేశించడం ఆనవాయితీగా వస్తుంది. ఈ క్రమంలో సుమారు మూడున్నర గంటలపాటు అందరి దృష్టి సారలమ్మ ఆగమనంపైనే ఉంటుంది. అదే క్రమంలో పూనుగుండ్ల నుండి పడిగిద్దరాజు, ఏటూరునాగారం మండలం కొండాయి నుండి గోవిందరాజులు సమ్మక్క ఆలయానికి చేరుకుని ఒకే సమయంలో మేడారం





గజ్జలను ముగ్గురు దేవత మూర్తులు అధిష్టిస్తారు. ఈ క్రమంలో ఒడిబియ్యం తల్లికి సమర్పించేందుకు భక్తుల ఆరాటం, పెళ్లయి ఈ సంవత్సరాలు కావస్తున్న పిల్లలు కాకపోవడంతో సారలమ్మ తల్లికి ప్రణమిల్లితే తమ మీదు నుండి సారలమ్మ తల్లి వెళితే తమకు పిల్లలు పుడతారని భక్తి భావం, మేడారం జాతరలో గత కొన్ని సంవత్సరాలుగా వస్తున్న ఆనవాయితీ. ఈ క్రమంలో భక్తులను నియంత్రించడం పోలీసులకు, రోప్ పార్టీకి తలకు మించిన భారమైన భక్తుల మనోభావాలను గౌరవిస్తూ మొదటి ఘట్టాన్ని పోలీసులు దిగ్విజయంగా పూర్తి చేశారు.



## జాతరలు ఎన్ని ఉన్నా మేడారమే..

## ప్రధాన ఆకర్షణ



మేడారం సూర్య బృందం, ఫిబ్రవరి 21 (మేజర్ న్యూస్) : మేడారం మహా జాతర కొట్లాదిమంది భక్తులు మూడు రోజులపాటు విడిది చేసే అత్యంత పుణ్య జాతర. తెలంగాణ నుండి కాకుండా దేశంలోని పలు రాష్ట్రాల నుండి మేడారం సమ్మక్క సార్లమ్మ తల్లుల దర్శనానికి ప్రతి ఏడు భక్తుల రద్దీ పెరుగుతూనే వస్తుంది. అయితే మేడారం సమ్మక్క సారలమ్మ జాతర విశిష్టత ప్రపంచానికి చాటిచెప్పేలా ఏర్పాట్లు జరుగుతుండగా మేడారం మహా జాతరలు పోలే విధంగా మన రాష్ట్రంలోనే కాకుండా పలు రాష్ట్రంలో సైతం మేడారం సమ్మక్క సారలమ్మ గద్దలు ఆయా గ్రామాల్లో ప్రతిష్టించి భక్తులు మొక్కులు చెల్లిస్తున్నారు. ఎన్ని గ్రామాల్లో సమ్మక్క సారలమ్మ తల్లుల గద్దెలు ఉన్నప్పటికీ మేడారం మహా జాతర విశిష్టత మహా గొప్ప. రంగుల రాట్నాలు, లక్షలాది దుకాణ సముదాయాలు, గుడారాలు, ఎటు చూసినా జనమే జనంగా.. మేడారం నిండిపోతుంది. విద్యుత్ వెలుగుల జిగేలులతో మేడారం మహా జాతర ప్రాధాన్యత మరింత రెట్టింపు అవుతుంది. తల్లుల మహిమకు రోజురోజుకు పెరుగుతున్న భక్తుల రద్దీనే నిలువెత్తు నిదర్శనం గా నిలుస్తుంది.

## అమ్మవార్లకు ప్రత్యేక అలంకరణ

మేడారం సూర్య బృందం ఫిబ్రవరి 21 మేజర్ న్యూస్: సమ్మక్క సారలమ్మ దర్శనానికి వచ్చిన భక్తులు అమ్మవార్లను పట్టు వస్త్రాలతో ప్రత్యేకంగా అలంకరించారు. చీరే సారే బెల్లం సమర్పించడంతోపాటు మద్యం మాంసాన్ని ఆరగింపుగా తల్లులకు సమర్పించి తమ భక్తిని చాటుకున్నారు. అమ్మవార్ల ప్రత్యేక అలంకరణ భక్తులను ఆకట్టుకుంది.

## మేడారం మహా జాతరకు

## ప్రధాని మోడీ శుభాకాంక్షలు



మేడారం సూర్య బృందం, ఫిబ్రవరి 21 (మేజర్ న్యూస్): మేడారం సమ్మక్క – సారలమ్మ జాతర ప్రారంభోత్సవం సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ బుధవారం రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. గిరిజనుల అతి పెద్ద పండుగల్లో సమ్మక్క – సారలమ్మ జాతర ఒకటి అంటూ పీఎం మోదీ అన్నారు. ఈ జాతర భక్తి, సంప్రదాయం, సమాజ స్ఫూర్తిల గొప్ప కలయిక అంటూ హర్షం వ్యక్తం చేశారు. మనమంతా ఆ వన దేవతలకు ప్రణమిల్లాలని సూచించారు. వారు అభివ్యక్తీకరించిన ఐక్యతా స్ఫూర్తిని, పరాక్రమాన్ని గుర్తు చేసుకుందామని ఎక్స్ వేదికగా ప్రధాని ట్వీట్ చేశారు. ప్రధాని మోడీ ట్విట్ తో మేడారం మహా జాతర జాతీయ పండుగ గుర్తింపు కల త్వరలోనే సహకారం అవుతుంది అనే సంకేతాలు వ్యక్తం అవుతున్నాయి

# మేడారం జాతరకు జాతీయ హోదా తెచ్చేందుకు కృషి

**జాతరను అత్యంత వైభవోపేతంగా నిర్వహించేందుకు సకల ఏర్పాట్లు**

**మేడారం జాతరను నిర్వహించుకునే**
**అవకాశం కలగటం అదృష్టంగా భావిస్తున్నాం**

**భక్తులకు 24 గంటలు అన్ని రకాల సదుపాయాలను కల్పిస్తున్నాం**

**గుండెల నిండా భక్తితో అమ్మవార్లను**
**దర్శించుకొని క్షేమంగా ఇళ్లకు చేరుకోవాలి**

**అటవీ, పర్యావరణ, దేవాదాయ ,**
**ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ**

మేడారం, ఫిబ్రవరి 21, మేజర్ న్యూస్ : మేడారం జాతర కు కాంగ్రెస్ ప్రభుత్వం జాతీయ హోదా తెచ్చేందుకు శాయశక్తులా కృషి చేస్తుందని తెలం గాణ రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మేడారం జాతరను అత్యంత వైభవోపేతంగా ,ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు సకల ఏర్పాట్లను చేసిందని తెలిపారు. మేడారం జాతర అదివాసీ ఆత్మ గౌరవానికి, తెలంగాణ సాంస్కృతిక వైవిధ్యానికి ప్రతీక అని మంత్రి పేర్కొన్నారు. సమ్మక్క సారక్కల నామస్మరణతో నేడు యావత్ తెలంగాణలో అధ్యాత్మిక వాతావరణం నెలకొందని చెప్పారు. నియంతృత్వానికి వ్యతిరేకంగా సమ్మక్క , సారక్కలు వీరోచిత పోరాటం చేసి వీర మరణం పొందినా తెలంగాణ ప్రజల గుండెల్లో సదా జీవించే ఉన్నా రన్నారు. అత్మగౌరవమే అభరణంగా బతుకుతున్న తెలంగాణ బిడ్డలకు సమ్మక్క సారక్కలే స్ఫూర్తి ప్రదాతలు అని మంత్రి పేర్కొన్నారు. సమ్మక్క సారక్కల స్ఫూర్తి తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ గొప్ప సంకల్ప బలంతో పోరాటం చేసి నియంతృత్వ పాలనకు చరమ గీతం పాడిందన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కొలువైన వెంటనే మేడారం జాతరను నిర్వహించుకునే అవకాశం కలగటం అదృష్టంగా భావిస్తున్నామని మంత్రి అన్నారు. మేడారం మహా జాతర అసియా ఖండంలో అతి పెద్ద జాతరగా నిలవడం, తెలంగాణ ఖ్యాతిని జాతర ప్రాశస్త్యాన్ని ప్రపంచానికి చాటుతున్నదని అన్నారు. అన్ని శాఖలు సమ న్వయంతో పని చేస్తూ భక్తులకు 24 గంటలు అన్ని రకాల సదుపాయాలను కల్పిస్తున్నామని తెలిపారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో మేడారం జాతరకు జాతీయ హోదా తేలేకపోయారని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం జాతీయ హోదా తెచ్చేందుకు శాయ శక్తులా కృషి చేస్తుందని పేర్కొన్నారు. ప్రభుత్వం కల్పించిన అన్ని సౌకర్యాలను విని యోగించుకుంటూ గుండెల నిండా భక్తితో అమ్మవార్లను దర్శించుకొని క్షేమంగా ఇళ్ల కు చేరుకోవాలని ప్రజలకు మంత్రి కొండా సురేఖ తెలిపారు.

మేడారం సూర్య బృందం, ఫిబ్రవరి 21 (మేజర్ న్యూస్): ఆసియా ఖండంలోనే అత్యంత వైభవంగా నిర్వహించే మేడారం సమ్మక్క సారలమ్మ గిరిజన జాతర ఎంతో ప్రతిష్టాత్మకమైనది. మేడారం జాతరకు తరలివచ్చే భక్తులు తల్లులకు బంగారాన్ని నైవేద్యంగా (బెల్లం) సమర్పించి అదే బంగారాన్ని ఇంటికి తీసుకుని వెళ్లి తమ అత్యంత దగ్గర వారికి పంచిపెట్టడం ఆనవాయితీగా వస్తుంది. అయితే ప్రతి మేడారం సమ్మక్క సారలమ్మ జాతరలో తల్లులకు భక్తులు నైవేద్యాన్ని సమర్పిస్తున్నారు తప్ప పూర్తిస్థాయిలో భక్తులకు మాత్రం బంగారం అందడం లేదు. ఇందుకోసం గద్దలపై ఉన్న వాలంటీర్లను తమకు ప్రసాదం కావాలంటూ అడుక్కునే పరిస్థితి భక్తులది. అయితే ఈ మేడారం జాతరలో మేడారం తరలివచ్చే భక్తులకు ప్రతి ఒక్కరికి బంగారాన్ని







# గద్దల వద్ద బంగారం కోసం

# భక్తుల ఆర్తనాదాలు

**పనిచేయని మంత్రి సీతక్క హామీలు**

**భక్తులకు అత్యంత ప్రీతిపాత్రం బంగారం ఎంతో కష్టంగా మారింది**


అందజేస్తామని మంత్రి సీతక్క, దేవాదాయ కమిషనర్ స్పష్టమైన హామీ ఇచ్చిన ఆచరణలో మాత్రం అమలు కావడం లేదు. బుధవారం గద్దెల ప్రాంగణంలో భక్తులు బంగారం కోసం వాలంటీర్లను వేడుకోవాల్సిన దుస్థితి నెలకొంది. భారీగా తల్లుల గద్దెల వద్ద తొక్కిడి సమస్య ఉత్పన్నమవుతుంది. ఇకనైనా అధికారులు స్పందించి గద్దెల ప్రాంగణంలోని భక్తుల క్యూ లైన్ లో లేదా ఎగ్జిట్ పాయింట్ వద్ద భక్తులకు తల్లుల బంగారాన్ని అందజేయాలని భక్తులు వేడుకుంటున్నారు



ఎదురుకోళ్లను ఇస్తున్న భక్తులు

జంపన్న వాగులో వరం పడుతున్న దృశ్యం

పగిడిద్దరాజును తీసుకువస్తున్న దృశ్యం




# జనజాతర

## మేడారం గ్రామ దేవతలకు ఆదివాసీ సంప్రదాయం ప్రకారం పూజలు

మేడారం సూర్య బృందం, ఫిబ్రవరి 21 (మేజర్ న్యూస్): మేడారం మహా జాతర ను పురస్కరించుకొని ఆదివాసీ సంప్రదాయం ప్రకారం డప్పు వాయిద్యాల నడుమ మహ జాతరకు అంకురార్పణ జరిగింది. వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన ఆదివాసీలు గొట్టు గోత్రం సంబంధీకులు మేడారం గ్రామంలోని గ్రామ దేవతలకు మంత్రి సీతక్క అధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూర్తిగా ఆదివాసి సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించేలా మేడారం నుండి ఆదిదేవతలకు జరిగింది.







# పోలీస్ కొలువు సాధించినందుకు గర్వ పడాలి



## వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా

హనుమకొండ సూర్య ప్రతినిధి, ఫిబ్రవరి 21, మేజర్ న్యూస్: పోలీస్ కొలువు సాధించినందుకు మనమందరం గర్వపడాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా అన్నారు. బుధవారం వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా మడికొండలోని సిటి పోలీస్ కేంద్రంలో స్టయిఫండరీ ట్రైనీ కానిస్టేబుల్స్ శిక్షణా తరగతులను జ్యోతి ప్రజ్వల చేసి శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సిపి అంబర్ కిశోర్ ఝా మాట్లాడుతూ వేల మంది అభ్యర్థులతో పోటీ పడి తుదకు ట్రైనీ కానిస్టేబుల్స్ ఎంపికై శిక్షణ కోసం వరంగల్ పోలీస్ కమిషనరేట్ పోలీస్ కేంద్రానికి తరలివచ్చిన ట్రైనీ కానిస్టేబుళ్లకు ఆయన అభినం





దనలు తెలిపారు. తొమ్మిది నెలల పాటు కొనసాగే శిక్షణలో ట్రైనీ కానిస్టేబుళ్ల క్రమశిక్షణతో వ్యవహరిస్తూ శిక్షణ సమయంలో శిక్షకుడు తెలిపే అంశాలపై పట్టు సాధించాలన్నారు. సమాజంలో ప్రజల హక్కులను, చట్టాలను పరి రక్షించే బాధ్యత మీ భుజస్కందాలపై ఉంటుందని పేర్కొన్నారు. ముఖ్యంగా దేశ చిహ్నమైన నాలుగు సింహాల గుర్తును మన శరీరంపై అలకరించేందుకు అర్హత కలిగిన వాడు పోలీస్ మాత్రమేనని అన్నారు. మనకు ఇచ్చిన ఈ గౌరవానికి తగ్గ ట్లుగా ప్రజలకు బాసటగా నిలవాలన్నారు. శిక్షణ విజయవంతంగా పూర్తి చేసుకుంటే భవిష్యత్తులో మీకు అప్పగించిన విధుల్లో రాణించడం ద్వారా అధికారుల నుండి వ్యక్తిగత గుర్తింపు ఉంటుందని సిపి తెలిపారు. కార్యక్రమంలో సిటిసి ప్రిన్సిపాల్ రాగ్యానాయక్, వైస్ ప్రిన్సిపాల్ రమణ బాబు, ఆర్ఐ ఉదయ్ భాస్కర్, ఇన్స్ స్పెక్టర్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



# మూడు రోజుల మహానగరం మేడారం

మేడారం సూర్య బృందం,21 మేజర్ న్యూస్: తెలంగాణ కుంభ మేళగా గుర్తింపు పొందిన మేడారం సమ్మక్క సారలమ్మ జాతర మూడు రోజులపాటు మహానగరంగా మేడారం అభయారణ్యం పూర్తిగా లక్షలాదిమంది భక్తులతో కిక్కిరిసిపోయింది. తెలుగు రాష్ట్రాలతో పాటు మహారాష్ట్ర మధ్యప్రదేశ్ ఛత్తీస్గడ్ రాష్ట్రం నుంచి లక్షలాదిమంది భక్తులు తమ ఇలవేల్పు దేవతలను దర్శించుకునేందుకు మేడారం చేరుకున్నారు. బుధవారం సారలమ్మ తల్లి గద్దెల పైకి రావడంతో జాతర మహా ఘట్టం ప్రారంభమైంది. గురువారం రాత్రి సమ్మక్క తల్లి ఆగమనంతో మహా జాతరకు నిండుదనం సంతరించుకుంటుంది. గత రెండు నెలలుగా లక్షలాదిమంది భక్తులు అమ్మవార్లను దర్శించుకుని తరించారు. అయినప్పటికీ తల్లి బిడ్డలు గద్దెలపై ఉన్నప్పుడు ఒడి బియ్యం సమర్పించి బెల్లం, బంగారం సమర్పించి భక్తులు తన్మయత్వం పొందుతారు. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులతో మేడారం జాతర కిక్కిరిసిపోయింది.

## మేడారం జాతర దృష్ట్యా 4 రోజులు ఇసుక విక్రయాల నిలిపివేత

మేడారం సూర్య బృందం, ఫిబ్రవరి 21 (మేజర్ న్యూస్): మేడారం శ్రీ సమ్మక్క - సారలమ్మ మహా జాతర దృష్ట్యా ములుగు, భద్రాది కొత్తగూడెం, జయశంకర్ భూపాలపల్లి, పెద్దపల్లి జిల్లాల్లో ఇసుక విక్రయాలను నిలిపివేస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ జనరల్ మేనేజర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ములుగు, భద్రాది కొత్తగూడెం, జయశంకర్ భూపాలపల్లి, పెద్దపల్లి జిల్లాల్లో ఈ నెల 21 నుంచి 24 వరకు ఇసుక లోడింగ్, ఆన్లైన్ విక్రయాలు నిలిపివేస్తున్నట్లు తెలిపారు. భక్తుల సౌకర్యార్థం ట్రాఫిక్ దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు. అదే విధంగా ఇతర జిల్లాలకు పరిమితిలో ఆన్లైన్లో విడుదల చేస్తామని తెలిపారు.

# ప్రారంభమైన మినీ మేడారం జాతర

## రిబ్బన్ కట్ చేసి జాతరను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



మొగుళ్ళపల్లి ఫిబ్రవరి 21 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని ముల్కలపల్లి-మొగుళ్లపల్లి గ్రామాల మధ్యన నిర్వహించే మినీ మేడారం జాతరను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వనదేవతల ఆశీర్వాదంతో..ఆ తల్లుల దీవెనలతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని, పాడి పంటలు సమృద్ధిగా పండి..పిల్లాపాప లతో, అష్టైశ్వర్యాలతో కలకాలం వర్ధిల్లాలని ఆయన వేడుకుంటున్న ట్లు తెలిపారు. అనంతరం ఆయన జాతరలో కలియ తిరుగుతూ.. అందరిని పలకరించారు. ఈ కార్యక్రమంలో మొగుళ్ళపల్లి ఎంపీటీసీ ఎర్రబెల్లి వనిత-పున్నం చందర్ రావు, పిడిసిల్ల ఎంపిటిసి దండ వెంకటేశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి నడిగోటి రాము, జిల్లా నాయకులు తక్కల్లపల్లి రాజు, మండల రవీందర్ గౌడ్, చర్లపల్లి శ్రీధర్ గౌడ్, క్యాతరాజు రమేష్, జాతర నిర్వహణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# వనదేవతలకు పొలిటికల్ సెగ

### -జాతర కమిటీ డైరెక్టర్లకు తీవ్ర అవమానం
### -అధికార పార్టీ జోక్యంతో అనర్హులకు పెద్దపీట
### -జాతర నిర్వహణ సజావుగా సాగేనా

మొగుళ్ళపల్లి ఫిబ్రవరి 21 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని ముల్కల పల్లి- మొగుళ్లపల్లి గ్రామాల మధ్యన ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించే శ్రీ సమ్మక్క-సారలమ్మ జాతర కమిటీకి పొలిటికల్ సెగ తగిలి..జాతర కమిటీ డైరెక్టర్లకు తీవ్ర అవమానం జరిగిందని ఆరోపణలు వినవస్తున్నాయి. అధికార పార్టీ జోక్యంతో అనర్హులకు పెద్దపీట వేయడంతో..జాతర నిర్వహణ సజావుగా సాగేనా అని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 1977 సంవత్సరంలో రెండు గ్రామాలకు చెందిన కొంతమంది సభ్యులుగా..డైరెక్టర్లుగా చేరి..కొంత రుసుం చెల్లించి..సభ్యత్వం పొందారు. నాటి నుండి నేటి వరకు రెండు గ్రామాలకు చెందిన డైరెక్టర్లు జాతర నిర్వహణ కమిటీని ఏర్పాటు చేసుకొని..వనదేవతలైన శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర నిర్వహణను ఘనంగా నిర్వహించుకునే వారు. కానీ ప్రస్తుతం జరుగుతున్న శ్రీ సమ్మక్క-సారలమ్మ మినీ మేడారం జాతరకు రాజకీయ గ్రహణం పట్టుకుని, అధికార పార్టీ నాయకుల జోక్యంతో జాతర నిర్వహణ ఏర్పాట్లు సజావుగా సాగేలా లేవని ఆరోపణలు వినవస్తున్నాయి. ఈ జాతర నిర్వహణకు గత కొన్ని రోజుల క్రితమే కమిటీ ఏర్పడ్డప్పటికీ, మండలంలోని కొంతమంది అధికార పార్టీ నాయకులు, ఈ కమిటీని కాదని దేవాదాయ శాఖ కమిషనర్ పై ఒత్తిడి తెచ్చి అనర్హుల పేర్లతో నూతన కమిటీని ఏర్పాటు చేసుకున్నట్లు వారికి వారే ప్రకటించుకున్నారు. దీంతో అర్హులైన కమిటీ డైరెక్టర్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇట్టి విషయమై అర్హులైన డైరెక్టర్లు దేవాదాయ శాఖ కమిషనర్ అనర్హుల జాబితాతో ప్రకటించిన లెటర్ తో హైకోర్టును ఆశ్రయించనున్నట్లు తెలియవచ్చింది. శ్రీ సమ్మక్క-సారలమ్మ జాతర నిర్వహణ కోసం ఉపయోగించే భూమి ముల్కలపల్లి రెవెన్యూ గ్రామ శివారులో ఉంది.

దీంతో రెండు గ్రామాల మధ్యన చిచ్చుపెట్టే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.




## వనదేవతల ఆశీర్వాదంతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలి

### ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి



మొగుళ్లపల్లి ఫిబ్రవరి 21 మేజర్ న్యూస్ సూర్య: వనదేవతలైన శ్రీ సమ్మక్క-సారలమ్మ దేవతల ఆశీర్వాదంతో ప్రజలంతా సుఖసంతోషాలతో అష్టైశ్వర్యాలతో, పాడి పంటలతో, పిల్లాపాపలతో కలకాలం వర్ధిల్లాలని ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనా చారి ఆ దేవతలను వేడుకున్నట్లు తెలిపారు. బుధవారం ముల్కలపల్లి-మొగలపల్లి గ్రామాల మధ్యన నిర్వహిస్తున్నటువంటి శ్రీ సమ్మక్క-సారలమ్మ జాతర ప్రారంభోత్సవం జరిగింది. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ నాయకుల ఆహ్వానం మేరకు ఆయన శ్రీ సమ్మక్క-సారలమ్మ గద్దెలను దర్శించుకుని.. పాలకాయ కొట్టి..మొక్కులను సమర్పించుకున్నారు. ఆయన వెంట సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు చదువు అన్నారెడ్డి, జడ్పిటిసి జోరుక సదయ్య, ఎంపీపీ యార సుజాత-సంజీవరెడ్డి బీఆర్ఎస్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సాంబరెడ్డి చిత్రపటం వద్ద నివాళులర్పించిన ముద్దసాని



చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): చెన్నారావుపేట సొసైటీ మాజీ చైర్మన్, సొసైటీ డైరెక్టర్ స్వర్గీయ రాధారపు సాంబ రెడ్డి చిత్రపటం వద్ద సొసైటీ చైర్మన్ ముద్దసాని సత్యనారాయణ రెడ్డి నివాళులర్పించారు. స్వర్గీయ రాధారపు సాంబరెడ్డి ప్రధమ వర్ధంతి కార్యక్రమాన్ని బుధవారం రోటరీ క్లబ్, రెడ్డి సంఘం, మిత్ర బృందంల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని సాంబరెడ్డి చిత్రపటం వద్ద నివాళులర్పించారు. అలాగే సొసైటీ కి అందించిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు జంగిలి రాజు, మజ్జిగ రాంబాబు, మహమ్మద్ బషీర్, ఇస్లావత్ గోపి, జున్నుతుల రమాదేవి మహేందర్ రెడ్డి, సొసైటీ సీఈఓ చిట్టె రవి, తదితరులు పాల్గొన్నారు.

### ఎస్ఆర్ఎఫ్ ఒలంపియాడ్‌లో

## సిద్ధార్థ విద్యార్థుల ప్రతిభ



చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ (ఎస్ఆర్ఎఫ్) ఒలంపియాడ్ లో సిద్ధార్థ గురుకుల హై స్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచినట్లు ప్రిన్సిపాల్ అండెం కరుణాకర్ రెడ్డి బుధవారం తెలిపారు. ఇటీవల రాష్ట్రస్థాయిలో నిర్వహించిన ఎస్ఆర్ఎఫ్ ఒలంపియాడ్ పరీక్షలో పాఠశాలకు చెందిన విద్యార్థి పి. శశాంక్ ఏడవ తరగతిలో గణితం సబ్జెక్టులో రాష్ట్రస్థాయిలో 4వ ర్యాంకు, ఎన్. అక్షయ 8వ తరగతి గణితంలో జిల్లాస్థాయి 2 వ ర్యాంకు, కన్సోలేషన్ బహుమతులను ఎన్. రామ్ చరణ్ 10వ తరగతి, ఎం.తరుణ్ 9వ తరగతి, పి. వైశాలి 7 వ తరగతి, జి. హర్షవర్ధన్ 5వ తరగతి, ఆర్. కిషోర్ 4వ తరగతి విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఈ నెల 19న రవీంద్ర భారతి హైదరాబాద్ లో జరిగిన కార్యక్రమంలో లోక్ సత్తా అధ్యక్షులు జయప్రకాశ్ నారాయణ, నిట్ డైరెక్టర్ సుభూది విద్యాధర్, ఐటీ కమిషనర్ జీవన్ లాల్ ల చేతుల మీదుగా అవార్డులను అందుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను సిద్ధార్థ విద్యా సంస్థల చైర్మన్ కంది గోపాల్ రెడ్డి, ప్రిన్సిపాల్ అండెం కరుణాకర్ రెడ్డి, ఎస్ఆర్ఎఫ్ కో ఆర్డినేటర్ వల్ల వేణు, ఉపాధ్యాయులు అభినందించారు.

## అగ్రంపహాడు జాతరలో

# సారలమ్మ ఆగమనం



### భక్తజన సందోహంతో కిక్కిరిసిన జాతర

### సమ్మక్క పూనకాలతో దద్దరిల్లిన ప్రాంగణం

### పోలీసుల భారీ పహార

### భాజా బజయింత్రులతో గద్దెపైన ప్రతిష్ట

ఆత్మకూర్ ఫిబ్రవరి 21,(సూర్య న్యూస్): మినీ మేడారంగా ప్రసిద్ధిగాంచిన అగ్రంపహాడు సమ్మక్క సారలమ్మ జాతరను సుమారు 50 లక్షల మంది భక్తులు దర్శించుకుంటారని అధికారుల అంచనా. ఈ నేపథ్యంలో స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ గత రెండు నెలల నుండి జాతరకు రివ్యూ మీటింగ్స్ ఏర్పాటు చేసి అధికారులను అప్రమత్తం చేసి జాతర కు, రోడ్లు, స్నాన ఘట్టాలు,మౌలిక సదుపాయాలు, విద్యుత్తు తదితర సదుపాయాలను ఏర్పాటు చేసి జాతరను అత్యంత సుందరంగా ముస్తాబు చేయించారు. కాగా బుధవారం తొలుత గొల్లపల్లి సాంబశివరావు పూజారి ఇంటి నుండి పసుపు కుంకుమ , ఉడుతల గోవర్ధన్ పూజారి ఇంటి నుండి అంకమ్మ దేవత, గోవింద లక్ష్మి పూజారి ఇంటి నుండి శ్రీ లక్ష్మీ దేవమ్మలను, బొమ్మగాని సత్యం బొత్తలపల్లి నుండి ఘటం కుండలను, గోనెల రవీందర్ పూజారి ఇంటి నుండి వారాలకుండలను, చివరగా గోనెల నరసింహారావు పూజారి ఇంటి నుండి సారలమ్మ దేవతను భారీ పోలీసు బందోబస్తు రూపు తాడు మధ్యలో ఎలాంటి ఆటంకం కలగకుండా అంగరంగ వైభవంగా బాజ బజయింత్రులతో మేళాతాళలతో జాతర ప్రాంగణంలో సారలమ్మ గద్దెపైన ప్రతిష్టింపజేశారు. భక్తులు తండోపతండాలుగా క్యూలైన్ల ద్వారా సమ్మక్క, సార్లమ్మను అమ్మవార్లకు ఎత్తు బంగారం ,కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకుని దర్శనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు ప్రజా ప్రతినిధులు జాతర పూజారులు. భక్తులు పాల్గొన్నారు.









# సమన్వయంతో కలిసి పని చేద్దాం

### జాతరను విజయ వంతం చేద్దాం

### వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



మేడరం, ఫిబ్రవరి 21, మేజర్ న్యూస్: సమన్వయంతో పని చేసి మేడారం జాతరను విజయవంతం చేద్దామని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా అన్నారు. మేడారం జాతర ట్రాఫిక్ ఇంచార్జ్ విధులు నిర్వహిస్తున్న వరంగల్ పోలీస్ కమిషనర్ ట్రాఫిక్ సజావుగా కొనసాగేందుకు తీసుకోవాల్సిన చర్యలపై పోలీస్ కమిషనర్ మేడారం వెళ్లే ప్రధాన మార్గాల్లో విధులు నిర్వహిస్తున్న సెక్టర్ పోలీస్ అధికారులతో కమిషనర్ ముచ్చటించడంతో పాటు పలు సూచనలు, సలహాలు అందచేశారు. జాతర విజయవంతంగా ముగింపు కోసం ప్రతి పోలీస్ అధికారి సమన్వయంతో పని చేయాల్సి ఉంటుందని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా అన్నారు.

# లక్ష్మీ దేవరలకు పూజలు



మేడారం సూర్య బృందం ఫిబ్రవరి 21 మేజర్ న్యూస్ సూర్య: సమ్మక్క సారలమ్మలు గద్దెలపైకి వస్తుండడంతో జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న లక్ష్మీ దేవరలు గద్దెల సమీపంలోకి చేరుతున్నాయి. డప్పు చప్పులతో ఊరేగింపుగా లక్ష్మీ దేవరను గద్దెల ప్రాంగణంలోకి తీసుకెళ్తున్నారు. లక్ష్మీ దేవరకు చీరే సారే సమర్పించి వరాలు పట్టుకుంటూ ఆశీర్వాదాలు తీసుకుంటున్నారు.




## ముదిరాజ్‌ల రిజర్వేషన్ సాధనకై ఐక్య కార్యాచరణ చేద్దాం

### కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నీలం మధుతో మెపా రాష్ట్ర కమిటీ భేటీ

### రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులి దేవేందర్ ముదిరాజ్



చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ తో మెపా (ముదిరాజ్ ఎంప్లాయీస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్) తెలంగాణ రాష్ట్ర కమిటీ పఠాన్ చెరువులోని చిట్కోల్ లో ఆయన నివాసంలో భేటీ అయినట్లు మెపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులి దేవేందర్ ముదిరాజ్ తెలిపారు. అనంతరం రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ మాట్లాడుతూ ముదిరాజ్ ల చిరకాల వాంఛ ముదిరాజ్ లను బిసి డి నుండి బిసి ఏ లోకి మార్చాలని అందుకోసం అన్ని ముదిరాజ్ సంఘాలతో ఐక్య కార్యాచరణ చేద్దామని అందుకు నా సహకారం ఎల్లవేళలా ఉంటుందని అన్నారు. అనంతరం మెపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టో లో ఇచ్చిన హామీని ఈ లోక్ సభ ఎన్నికలలోపే నెరవేర్చాలని ఇచ్చిన మాటకు కట్టుబడి ఉద్యోగ నోటిఫికేషన్ ల కంటే ముందే ముదిరాజ్ ల రిజర్వేషన్ అంశంను పరిష్కారం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మెపా రాష్ట్ర కమిటీ నాయకులు చిరుత వెంకటేశ్వర్లు, నీరటి రాజు, దుండి అశోక్, నీరటి రాఘవేంద్ర, శేఖర్, గైరబోయిన మహేందర్, గుంటుక రమేశ్, మట్టెపల్లి రమేశ్, వివిధ జిల్లాల నాయకులు శ్యామ్, వినోద్, కోల కరుణాకర్, నాయిని కృష్ణ, ఆంజనేయులు, రాజేశం, కృష్ణ, వీరన్న, సురేష్, వెంకన్న, చెన్నయ్య ముదిరాజ్ లు పాల్గొన్నారు.






## అగ్రంపాడు జాతరలో ఎన్ఎస్ఎస్ విద్యార్థుల సేవలు

ఆత్మకూర్ ఫిబ్రవరి 21,(సూర్య న్యూస్):వరంగల్ కాకతీయ యూనివర్సిటీ ఆరట్స్ అండ్ సైన్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు బుధవారం నుండి జాతర ముగిసేంతవరకు ఎన్ఎస్ఎస్ విద్యార్థులు వాలంటీర్లుగా సేవలందిస్తారని కళాశాల ప్రొఫెసర్ నత్తి చందర్ తెలిపారు. ప్రతి జాతరలో ఎన్ఎస్ఎస్ విద్యార్థుల సేవలు జాతరకు వచ్చే భక్తులకు ఉపయోగపడతాయని ఇదే క్రమంలో ఈ జాతరలో భక్తులకు తమ విద్యార్థుల సేవలు అందిస్తామని వారు పేర్కొన్నారు.